క్లుప్తంగా

నగరంలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మచిలీపట్నంటౌన్: నగరంలో ఆంధ్ర జాతీయ కళాశాల సమీపంలోని 132 కేవీ విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మతుల కారణంగా ఈ నెల 28వ తేదీ ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఈఈ ఎం.భాస్కరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి 10 గంటల వరకు మూడు గంటలపాటు నగరమంతా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని వివరించారు.

ఉన్నత పాఠశాలకు మైక్ బహూకరణ

బంటుమిల్లి: నాగన్నచెరువు పంచాయతీ శివారు నెహ్రూనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామస్తుడు మునిపల్లి అబ్రహం శనివారం మైక్‌ను బహూకరించారు. సుమారు రూ. 12 వేల విలువైన మైక్‌ను పాఠశాల అవసరాల నిమిత్తం వినియోగించుకోవాలని ఆయన కోరారు. మైక్‌ను సర్పంచ్ టి. అరుణకుమారి చేతుల మీదుగా పాఠశాల హెచ్‌ఎం జీకే విశ్వేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా అబ్రహంను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు సత్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక ఆహ్వానితులు టి. శ్రీనివాసరావు, పాఠశాల కమిటీ చైర్మన్ ఎస్. కల్యాణబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వృద్ధులు, దివ్యాంగులకు అన్నదానం

నాగాయలంక: స్థానిక శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణంలో స్వచ్ఛంద అన్నదాన కమిటీ ఆధ్వర్యాన కొనసాగుతున్న కార్యక్రమంలో శనివారం నిరుపేద వృద్ధులు, పని చేసుకోలేని దివ్యాంగులకు అన్నదానం చేశారు. గ్రామానికి చెందిన మెడికల్ షాపు యజమాని చిట్టా వెంకటేశ్వరరావు, శ్రీలక్ష్మి దంపతుల సౌజన్యంతో అన్నదానం జరిగింది. దాత శేఖర్ పుట్టినరోజు పురస్కరించుకుని అన్న ప్రసాద వితరణ జరిపారు. పొన్నపల్లి చిన్నా, మత్తి శేషుబాబు, పొన్నపల్లి లంకమ్మ, సబ్బినేని రాణి, ఆకురాతి బాబూరావు, దాత కుటుంబ సభ్యులు సేవలు అందించారు.

వీఆర్వో గోపాలకృష్ణప్రసాద్‌కు సత్కారం



మోపిదేవి: ఉత్తమ సేవలు అందించి వీఆర్వోగా గుర్తింపు పొందిన మత్తి గోపాలకృష్ణప్రసాద్ సేవలు ఇలాగే కొనసాగించాలని తహసీల్దార్ కె.నవీన్‌కుమార్ ఆకాంక్షించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద శనివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్‌తో ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్న నాగాయితిప్ప వీఆర్వో గోపాలకృష్ణ ప్రసాద్‌కు సన్మానం నిర్వహించారు. రీసర్వే డీటీ నీలిమ, ఎంఆర్‌ఐ సునీల్, వీఆర్వో, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

30 మద్యం సీసాలు స్వాధీనం

బంటుమిల్లి: పెందుర్రు గ్రామం వద్ద పోలీసులు శనివారం 30 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని ఒకరిపై కేసు నమోదు చేశారు. గ్రామం వద్ద 216 జాతీయ రహదారిపై పోలీసులు తనిఖీ చేస్తుండగా కృత్తివెన్ను మండలం నీలిపూడి గ్రామానికి చెందిన ఉద్దగిరి ఫణి పలు కంపెనీలకు చెందిన రూ. 4,200 విలువ చేసే 30 మద్యం సీసాలతో వెళ్తుండగా అతన్ని పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఫణిపై కేసు నమోదు చేసి సీసాలను స్వాధీనం చేసుకున్నామని ఎస్‌ఐ పైడిబాబు తెలిపారు. మండలంలో అక్రమ మద్యం, సారా విక్రయించినా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా ఉపేక్షించేదిలేదని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బేడ బుడగ జంగాలను ఎస్సీలుగా నమోదు చేయాలి

బంటుమిల్లి: రాజ్యాంగంలో కల్పించిన హక్కుల మేరకు తమను ఎస్సీలుగా నమోదు చేయాలని కోరుతూ బేడ బుడగ జంగం జిల్లా ఉపాధ్యక్షుడు కల్యాణం చినకనకయ్య ఆధ్వర్యంలో సభ్యులు శనివారం తహసీల్దార్ ఎంవి. సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం చేపట్టిన కులగణనలో తమ కులాన్ని జంగం బీసీలుగా చూపుతున్నారని వారి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కుల గణనలో తమను ఎస్సీ కేటగిరీలో నమోదు చేయాలని కోరారు.

విద్యార్థులకు మోడల్ అసెంబ్లీ

అవనిగడ్డ: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మనటీవీ భవనంలో శనివారం విద్యార్థులకు మోడల్ అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించారు. రాజనీతిశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమారాణి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. బంటుమిల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సూరగం జగన్మోహనరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు.

గీతామందిరంలో ప్రత్యేక పూజలు

అవనిగడ్డ: స్థానిక గీతామందిరంలో సీఐ త్రినాధ్, ఎస్‌ఐ రమేష్ శనివారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త హరిబాబు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన

- ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు
- ఆర్‌బీకే, గ్రామ సచివాలయం, గోడౌన్ ప్రారంభం



ఆర్‌బీకే కేంద్రం ప్రారంభిస్తున్న అవనిగడ్డ ఎమ్మెల్యే రమేష్‌బాబు

అడపావారిపాలెం(మోపిదేవి): ప్రజల వద్దకే పాలన అందించి మహాత్ముడు కలల కన్న గ్రామ స్వరాజ్యం అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. మండలంలోని అడపావారిపాలెం గ్రామ సచివాలయం-2, రైతు భరోసా కేంద్రం, మల్టీపర్పస్ ఫెసిలిటేషన్ సెంటర్లను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్క రాష్ట్రం నుంచి వచ్చి అభివృద్ధిపై ప్రశ్నించే వారు మన రాష్ట్రంలో గ్రామాలకు వచ్చి జరిగిన అభివృద్ధి పరిశీలించాలని సూచించారు. ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడకుండా పంచాయతీలోనే రూ. 43.60 లక్షలతో గ్రామ సచివాలయం, రూ. 23.94 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ. 40 లక్షలతో 500 మెట్రిక్ టన్నుల మల్టీపర్పస్(గోడౌన్) సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాడు-నేడు పేరుతో పాఠశాలలను ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. పొత్తుల పేరుతో ఏర్పడిన అపవిత్ర కలయిక కూడా సీట్ల కేటాయింపులో ధర్మం పాటించడం లేదంటూ కత్తులు దూసుకుంటున్నారని తెలిపారు. ఏ పార్టీ కలసినా ఆ పార్టీని మోసం చేయడం చంద్రబాబుకు పేటెంట్ హక్కు ఉందని, జన సైనికులు కూడా ఇప్పుడు గమనిస్తున్నారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను కొనసాగించడానికి పేదల పక్షాన ఉన్న జగనన్నను మరోసారి దీవించి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. తొలుత ఉత్తరచిరువోలులంక పాలకేంద్రం వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పీఏసీఎస్ చైర్ పర్సన్ పండలనేని అన్నపూర్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు, సర్పంచ్‌లు చింతా శ్రీనివాసరావు, కొలసాని వెంకట కృష్ణ, అరజా సంధ్యారాణి, పీఏసీఎస్ చైర్ పర్సన్‌లు రెడ్రౌతు వెంకట రమణ, రావి రాంప్రసాద్, కోసూరు కోటేశ్వరరావు, గరికిపాటి గోవిందరాజులు, పండలనేని శివప్రసాద్, లింగం జగదీష్‌కుమార్, బండారు సూరిబాబు, మండల ఎస్సీసెల్ కన్వీనర్ చోడాబత్తిన పూర్ణచంద్రరావు, రెడ్రౌతు రాంప్రసాద్, ఎంపీటీసీలు సనకా వెంకట రాజేష్‌బాబు, కడవకొల్లు సీతారామాంజనేయులు, అరజా ఆషాదేవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థల దాతలను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌ను ఘనంగా సన్మానించారు.

ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



విద్యార్థులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు

చల్లపల్లి: విద్యార్థులు ప్రతిభతో ఉన్నత శిఖరాలు అందుకోవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆకాంక్షించారు. స్థానిక విజయ క్రాంతి జూనియర్ కళాశాలలో శనివారం ఫేర్‌వెల్ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి కళాశాలలో ప్రతిభావంతులైన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సన్మానించారు. ఎస్‌వీఎల్ క్రాంతి విద్యాసంస్థ కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు, కరస్పాండెంట్ దుట్టా శివరామ ప్రసాద్ పర్యవేక్షణలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

హోరాహోరీగా కబడ్డీ పోటీలు

మచిలీపట్నంటౌన్: ఆడుదాం ఆంధ్రాలో భాగంగా నగరంలోని నోబుల్ కళాశాల క్రీడా మైదానంలో శనివారం కబడ్డీ పోటీలు హోరాహోరీగా జరిగాయి. 12 జట్లు పోటీపడ్డాయి. కబడ్డీ పురుషుల జట్టు విభాగంలో శివగంగ, చిన్నాపురం, గిలకలదిండి జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నాయి. మహిళా విభాగ కబడ్డీ పోటీల్లో టెంపుల్‌కాలనీ, జవ్వారుపేట, తాళ్లపాలెం జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించాయి. పోటీలను నియోజకవర్గ ఆడుదాం ఆంధ్రా పోటీల కన్వీనర్ రమేష్‌కుమార్ పర్యవేక్షించారు. విజేతలను వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అభినందించారు.

చల్లపల్లి: అవనిగడ్డ నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రికెట్ విజేత చల్లపల్లి క్రికెట్ జట్టుకు ఘన స్వాగతం లభించింది. శనివారం అవనిగడ్డలో జరిగిన ఆడుదాం ఆంధ్ర క్రికెట్ ఫైనల్‌లో ఘన విజయం సాధించి సాయంత్రం చల్లపల్లి వచ్చిన క్రీడాకారులకు ఎంపీడీఓ చేకు చిన రాట్నాలు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నానీ) ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ప్రధాన కూడలిలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఉద్యోగులు, ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు, గ్రామస్థులు పాల్గొన్నారు. క్రీడాకారులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని ఉప సర్పంచ్ ముమ్మనేని నాని ప్రకటించారు.

గొర్రెపాటి సేవలు అభినందనీయం

చల్లపల్లి: పేద విద్యార్థులకు విద్యా సాయం చేస్తున్న గొర్రెపాటి రంగనాథబాబు సేవలు అభినందనీయమని మాజీ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చెరుకూరి కుటుంబరావు అన్నారు. స్థానిక విజయా అకాడమీ వార్షికోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథి కుటుంబరావుకు లైఫ్ టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డు ప్రదానం చేసి సత్కరించారు.

కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, ఎంఈఓ పీ.వెంకటేశ్వరరావు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులు

చల్లపల్లి: ఉత్తమ ప్రతిభతో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎన్ఎంఎం స్కాలర్‌షిప్ సాధించారు. స్థానిక ఎస్ఆర్‌వైఎస్‌పీ హైస్కూల్ ఎనిమిదో తరగతి విద్యార్థినులు చిమిరాల హేమశ్రీ, కుంచె దివ్య ఎన్ఎంఎం స్కాలర్‌షిప్ సాధించారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు దాసరి కిరణ్ కుమార్, మహమ్మద్ రోషన్ జమీర్, సయ్యద్ గౌసియా బేగం ఎన్ఎంఎం స్కాలర్‌షిప్ సాధించారు. వీరు నాలుగు విద్యా సంవత్సరాల పాటు రూ.12వేలు చొప్పున ఏటా కేంద్ర ప్రభుత్వ స్కాలర్‌షిప్ అందుకుంటారు. విద్యార్థులను ఎస్ఆర్‌వైఎస్‌పీ హైస్కూల్ ఇన్‌చార్జి శిర్విశెట్టి సుదర్శన ప్రసాద్, జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఎ.పద్మనాభరావు, ట్రైనర్ రేణు ప్రసాద్ అభినందించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా



మాజేరు(చల్లపల్లి): రైతు కుటుంబానికి పీఏసీఎస్ ఆధ్వర్యాన ఆర్థిక సాయం అందజేశారు. కొత్తమాజేరుకు చెందిన పీఏసీఎస్ సభ్య రైతు పూర్ణచంద్రరావు ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబానికి సొసైటీ చైర్మన్ అరజా శివ శంకర్ రూ.10వేలు సాయం అందజేశారు. సొసైటీ సీఈఓ చక్రపాణి, పర్సన్లు నాగమల్లేశ్వరరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రతిభకు పురస్కారం

వివిధ శాఖల్లో పని చేస్తున్న సిబ్బంది విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన వారికి గణతంత్ర వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ జాషువా, జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మ ప్రశంసాపత్రాలను అందజేశారు.

-చిలకలపూడి/నాగాయలంక/పెడన



డ్రైయినేజీ డీఈ మురళీకృష్ణ



వి.రమేష్‌బాబు



కలెక్టర్ రాజాబాబు నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న టిడ్కో ప్రాజెక్టు అధికారి చిన్నోడు చిత్రంలో ఎస్పీ జాషువా



మునిసిపల్ ఏసీపీ మల్లికార్జున



దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వి.సుధాకర్



జూనియర్ అసిస్టెంట్ కె.క్రాంతికుమార్



ఆర్టీసీ డ్రైవర్ భిక్షాలరావు



జెడ్పీ కార్యాలయ ఏఓ డి.పార్వతి



జెడ్పీ చైర్‌పర్సన్ సీసీ కె.శివకృష్ణ



జెడ్పీ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ కేశవరావు



డీపీవో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ కె.సరళశ్రీ



గ్రంథాలయ లైబ్రేరియన్ హెల్పర్ పాండురంగారావు



గ్రంథాలయ సంస్థ బైండర్ ఎస్‌కే కలేషా



పురస్కారం అందుకుంటున్న అరుణకాత్యాయని



బీరం శ్రీనివాసరావు



పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరి



నాగాయలంక ఎస్ఐ సుబ్రహ్మణ్యం



వెంకటేశ్వరరావు (ఎదురుమొండి)



పెనుమల్లి ఆర్‌బీకే వీఏఏ శిరీష



డేటా కార్యదర్శి పూర్ణచంద్రరావు



శానిటరీ కార్యదర్శి హరికిషోర్



సీనియర్ అసిస్టెంట్ పెద్దిరాజు

ఆశాజనకంగా మిర్చి సాగు

మోపిదేవి: మండలంలో మిర్చి సాగు ఆశాజనకంగా ఉంది. మోపిదేవి మండలంలో నాగాయితిప్ప, మోపిదేవిలంక, కోసూరువారిపాలెం నుంచి 15 రోజులుగా నిత్యం ఆరు లారీల మిర్చిలోడును హైదరాబాద్, బెంగళూరు తదితర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ప్రస్తుతం మండలంలో సుమారు 400 ఎకరాలు పైగా సాగు చేయగా, రేటు కిలో సుమారు రూ. 30 పైగా ధర పలుకుతుండటంతో మరింత సాగు చేయడానికి రైతులు ముందుకు వస్తున్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

చల్లపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఎంపీడీఓ చేకు చిన రాట్నాలు తెలిపారు. స్థానిక గ్రామ సచివాలయం-1 వద్ద శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరం నిర్వహించారు. జెడ్పీటీసీ రాజులపాటి కల్యాణి శిబిరాన్ని ప్రారంభించారు. 487 మందికి వైద్య పరీక్షలు చేసి, వారికి అవసరమైన నెలకు సరిపడా మందులు అందజేశారు.

సేవాపురస్కార గ్రహీత సత్యదేవ్‌కు సత్కారం



సత్యదేవ్‌ని సత్కరిస్తున్న సర్పంచ్, కార్యదర్శి

ఘంటసాల(అవనిగడ్డ): రిపబ్లిక్ డే సందర్భంగా కలెక్టర్ రాజాబాబు చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం పొందిన ఘంటసాల వ్యవసాయ సహాయకుడు సత్యదేవ్‌ను ఘనంగా సత్కరించారు. ఘంటసాల మండల పరిధిలోని దేవరకోటలో సచివాలయం వద్ద శనివారం జరిగిన కార్యక్రమంలో సత్యదేవ్‌ను సర్పంచ్ మద్దాల వెంకటేశ్వరరావు, కార్యదర్శి శ్రీలక్ష్మీ కృష్ణవేణి సత్కరించారు. కార్యక్రమంలో పలువురు సచివాలయ ఉద్యోగులు, పంచాయితీ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పేదలకు మేలు చేస్తున్న జగన్

వైఎస్సార్ సీపీ బందరు ఇన్‌చార్జ్ పేర్ని కిట్టు



ఆసరా చెక్కును అందజేస్తున్న పేర్ని కిట్టు, మేయర్ వెంకటేశ్వరమ్మ తదితరులు

మచిలీపట్నంటౌన్/కోనేరుసెంటర్: రాష్ట్రంలోని పేదల భవిష్యత్తుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదే గ్యారెంటీ అని, ఆయన పేదలకు మేలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో 2,494 డ్వాక్రా సంఘాల్లోని 22,126 మంది మహిళలకు సీఎం జగన్ రూ. 25.28 కోట్ల మేర రుణవిముక్తులను చేశారన్నారు. ఈ మొత్తాలకు సంబంధించిన చెక్కును పేర్ని కిట్టు శనివారం స్థానిక మార్కెట్‌యార్డు ఆవరణలో జరిగిన సభలో డ్వాక్రా మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా పేర్ని కిట్టు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రతి నియోజకవర్గానికి రెండు జూనియర్ కళాశాలలు, ఒక డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారని దీంతో పైసా ఖర్చు లేకుండా పిల్లల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. సమావేశంలో మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డెప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ బూరగడ్డ రమేష్‌నాయుడు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పల్లపోతు సుబ్రహ్మణ్యం, మాజీ చైర్మన్ బొర్రా విఠల్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ షేక్ అచ్చెబా పలు డివిజన్ల కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

మహిళలకు సముచిత స్థానం

కోనేరుసెంటర్: మార్కెట్‌యార్డులో జరిగిన ఆసరా పథకం కార్యక్రమంలో పాల్గొన్న కిట్టు మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు సముచిత స్థానం ఇస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతో బందరు ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన తనను అక్కాచెల్లెమ్మలంతా ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నానన్నారు. కార్యక్రమంలో ముడా చైర్‌పర్సన్ బొర్రా దుర్గాభవాని, పార్టీ నియోజకవర్గ కన్వీనర్‌లు రవిశంకర్, ఫరీద్, ఎంపీడీవో బాలకృష్ణారావు, మాజీ జెడ్పీటీసీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ శ్రేణులు సిద్ధం కావాలి

- పెడన ఇన్‌చార్జి ఉప్పాల రాము
- మండలంలో విస్తృత పర్యటన



నందమూరులో వాల్‌పోస్టర్లు ఆవిష్కరించిన రాము

పెడన: వైఎస్సార్ సీపీ కుటుంబ శ్రేణులంతా సిద్ధంగా ఉండాలని, ఎన్నికలు సమీపిస్తున్నాయని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మనం తిరిగి ఎన్నుకోవాల్సి ఉంటుందని ఆ పార్టీ పెడన ఇన్‌చార్జి ఉప్పాల రమేష్(రాము) అన్నారు. ఆయన శనివారం పెడన మండలంలోని బలిపర్రు, మడక, నందమూరు, కాకర్లమూడి, జింజేరు, చోడవరం, పెనుమల్లి తదితర గ్రామాల్లో పర్యటించి స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో వివిధ అంశాలపై చర్చించి పలు విషయాలను వెల్లడించారు. రాము మాట్లాడుతూ ఫిబ్రవరి ఒకటో తేదీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏలూరులో భారీ సభను సిద్ధం పేరుతో నిర్వహిస్తున్నారని చెప్పారు. దీనికి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున వైఎస్సార్ కుటుంబ శ్రేణులు తరలి వెళ్లాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి వార్డు సభ్యుడు, సభ్యురాలు, సర్పంచ్, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలతో పాటు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, సభ్యులు రావాల్సి ఉంటుందని కోరారు. ఆయనతోపాటు పెడన మండల అధ్యక్షుడు కొండవీటి నాగబాబు, నాయకులు రాజులపాటి అచ్యుతరావు, గరికపాటి వెంకటరామానాయుడు, దావు బైరవలింగం, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పలు గ్రామాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాలు అనంతరం 'సిద్ధం' వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.

కోర్టు ఉత్తర్వుతో నందిగామ సర్పంచి ఎన్నిక



సర్పంచిగా ఎన్నికైన హరిబాబును అభినందిస్తున్న అధికారులు

పెడన: మండల పరిధిలోని నందిగామ సర్పంచిగా టీడీపీ మద్దతుతో ఎన్నికైన బొడ్డు చినబాబు ఎన్నిక చెల్లదంటూ మచిలీపట్నం జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి తీర్పు ఇవ్వడంతో సర్పంచి ఎన్నిక శనివారం నిర్వహించారు. ఎంపీడీవో, అసిస్టెంట్ డిస్ట్రిక్ ఎలక్షన్ అధికారి వి.రెడ్డయ్య కోర్టు ఆదేశాల మేరకు సర్పంచిగా పోటీ చేసిన రెండోవ్యక్తి బొడ్డు హరిబాబును సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రెడ్డయ్య మాట్లాడుతూ ముగ్గురు పిల్లలు ఉన్నారనే కారణంగా చినబాబును సర్పంచిగా అనర్హుడని కోర్టు పేర్కొంటూ ఉన్నతాధికారులకు ఉత్తర్వులు జారీ చేశారన్నారు. దీంతో ఆ తర్వాత సర్పంచిగా పోటీ చేసిన వ్యక్తిని ఎన్నికైనట్లుగా ప్రకటించామన్నారు. హరిబాబును అధికారులతో పాటు వైఎస్సార్ సీపీ నాయకులు అభినందించారు.

సిబ్బంది సేవకు ప్రశంసలు

మచిలీపట్నంటౌన్: నగరపాలక సంస్థ, జిల్లా సర్వజన ఆస్పత్రుల్లో పని చేస్తూ మంచి ప్రతిభను కనబర్చిన ఉద్యోగులు, సిబ్బందికి 75వ గణతంత్ర వేడుకల సందర్భంగా పురస్కారాలు లభించాయి. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద జరిగిన గణతంత్ర వేడుకల్లో దాదాపు 70 మందికి మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, కమిషనర్ చంద్రయ్య, డెప్యూటీ మేయర్‌లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, కార్పొరేటర్‌లు ప్రశంసా పత్రాలు అందజేశారు. నగర పాలక సంస్థలో పని చేస్తున్న వివిధ కేటగిరిలకు చెందిన ఉద్యోగులు 20 మందికి, 50 డివిజన్లలో మంచిగా పని చేసిన ఒక్కొక్క కార్యదర్శులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. సర్వజన ఆస్పత్రిలో 25 మంది వైద్యులు, నర్సింగ్, ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను ఆస్పత్రి సూపరింటెండెంట్ జీఎస్ రమేష్ కుమార్ ప్రశంసా పత్రాలు అందజేశారు.



ప్రశంసాపత్రం అందుకుంటున్న మేయర్ సీసీ పాండురంగారావు



ప్రశంసా పత్రం అందుకుంటున్న మున్సిపల్ అటెండర్ బేతపూడి కిరణ్



ప్రశంసా పత్రం అందుకుంటున్న గైనకాలజిస్టు లీలా ప్రియదర్శిని



డాక్టర్ హుమేర

గడప గడప నిధులతో అభివృద్ధి పనులు



మాట్లాడుతున్న పేర్ని కిట్టు, పక్కన మేయర్ వెంకటేశ్వరమ్మ

మచిలీపట్నంటౌన్: 'గడప గడప' నిధులతో పలు డివిజన్లలో అభివృద్ధి జరుగుతోందని వైఎస్సార్ సీపీ బందరు ఇన్‌చార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. నగరంలోని 46వ డివిజన్‌లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ. 20 లక్షలతో చేపట్టిన సిమెంటు రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులను నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మతో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, 46వ డివిజన్ కార్పొరేటర్ భోగాది సాయిబాబు, కో-ఆప్షన్ సభ్యుడు బేతపూడి రవి తదితరులు పాల్గొన్నారు.

'ఎస్టీయూ' అభ్యర్థులను గెలిపించండి

ఘంటసాల(అవనిగడ్డ): మొవ్వ కోఆపరేటివ్ సొసైటీకి ఆదివారం జరగనున్న ఎన్నికల్లో ఎస్టీయూ ప్యానల్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ నాయకులు శనివారం ఘంటసాలలోని పలు ప్రాంతాల్లో ప్రచారం చేశారు. నేతలు కృష్ణ, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.